క్లుప్తంగా

దోమల నివారణతో వ్యాధులు దూరం



ఫిరంగిపురం: దోమల నివారణతో వ్యాధులు దూరమవుతాయని ఇన్‌చార్జి ఎంపీడీవో కె.రవి బాబు అన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం నీళ్ల విరేచనాలు, ఫీవర్లు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. రవిబాబు మాట్లాడుతూ ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉండా లన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఏవో ఏకేబాబు, హెచ్‌ఎస్ అబ్దుల్ రెహమాన్, హెచ్‌వీ అన్న మేరి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

125 మందికి ఉచిత వైద్య పరీక్షలు



తాడికొండ: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం తుళ్లూరు మండలం మందడం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వస్తి లారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 125 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. బీజేపీ తాడికొండ అసెంబ్లీ నియోజక వర్గం కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, రాష్ట్ర ఆక్సిజన్ సెల్ హేమ సుందర్, తుళ్లూరు మండల ప్రధాన కార్యదర్శి దండే కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గిరాల: స్వస్త నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా సోమవారం పెదపాలెం సచివాలయంలో సర్పంచి పి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ డ్రైవ్ జాబ్‌మేళాలో 8 మందికి ఉద్యోగాలు

తాడికొండ: సీఆర్డీఏ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి – శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సీఆర్డీఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో సోమవారం స్పెషల్ డ్రైవ్ జాబ్ మేళాను నిర్వహించారు. 40కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నిర్వహించిన ఈ జాబ్ మేళాకు 45 మంది అభ్యర్థులు హాజరు కాగా 8 మందికి ఉద్యోగాలు లభించాయని సీఆర్డీఏఅధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీల హెచ్ ఆర్ విభాగ ప్రతినిధులతో కలసి సీఆర్డీఏ సామాజిక సంక్షేమ విభాగ డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ ప్లేస్‌మెంట్ అధికారి అరుణ కుమారి, సీర్డీఏ సీనియర్ లైవ్ లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్‌లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హౌసింగ్ కాలనీలో సమస్యలు పరిష్కరించండి



దుగ్గిరాల: హౌసింగ్ కాలనీలోకి రావాలంటే చిమ్మచీకటిలో పాములు, కొండచిలువలు ఉన్నాయని, ఇక్కడ సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు అన్నారు. సోమవారం దుగ్గిరాల మండల కేంద్రంలో తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. అనంతరం అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో జెట్టి బాలరాజు, వై.ఏసోబు, శ్రీనివాసరావు, శివపార్వతి, నాగూర్‌బీ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శన



ఆత్మకూరు(మంగళగిరి): మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటీఎంసీ) పరిధిలోని ఆత్మకూరు శివాలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దసరా సందర్భంగా చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

రుణాలు రావు... ఎరువుల సబ్సిడీ లేదు



మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్న దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు



పొలాల్లోకి వరద నీరు

- వరదల్లో నీట మునిగిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి
- వెంటనే ప్రభుత్వం చొరవ చూపించాలి
- వైఎస్సార్ సీపీ మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి

తాడేపల్లి రూరల్: మంగళగిరి నియోజకవర్గంలోని అసైన్డ్ భూముల్లో వ్యవసాయం చేసుకునే రైతులను ప్రభుత్వం ఆదుకోవడం లేదని, వారికి పంట రుణాలు రావడం లేదని, ఎరువుల సబ్సిడీ లేదని వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి చెప్పారు. వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం చొరవ చూపించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి రూరల్ పరిధిలోని చిర్రావూరులో సోమవారం కృష్ణానదీ తీరంలో వరదల కారణంగా నీట మునిగిన పంటపొలాలను ఆయన పరిశీలించారు. దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కృష్ణానది తీరంలో మంగళగిరి నియోజకవర్గంలో ఉన్న భూములను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గతంలో ప్రభుత్వం అందజేసిందని తెలిపారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆర్‌బీకే కింద ఈ క్రాప్‌ను అమలు చేశారని గుర్తు చేశారు. టీడీపీ నాయకత్వంలోని కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అసైన్డ్ భూములకు ఈ క్రాప్ నిర్వహించడం లేదని తెలిపారు. గత రెండేళ్లలో అధిక వర్షాలు, వరదలతో ఈ ప్రాంత రైతులు ఎంతో నష్టపోయారని, వారికి కనీసం పంట రుణాలు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణానది ఎగువ ప్రాంతంలో భారీ వరదల కారణంగా వచ్చిన మరోసారి పంటలు పూర్తిగా నీట మునిగాయని, ఈ ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఆ పంటకు 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఖర్చు చేసినట్టు రైతులు తెలియజేశారన్నారు.

వారికి ఈ క్రాప్‌ను అమలుచేయండి

కృష్ణానదీ తీరంలోని అసైన్డ్ భూములకు ఈ క్రాప్ విధానాన్ని అమలుపరిచి నష్టపరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కృష్ణానదీ తీరంలో ప్రధాన కరకట్ట కాకుండా లోపల మరో మినీ కరకట్ట ఉందని, గుండిమెడ, చిర్రావూరుల వద్ద కొంత మంది అక్రమార్కులు దానిని తొలగించారన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ కరకట్టను నిర్మిస్తే రైతులకు పంట నష్టం జరగకుండా కాపాడవచ్చని, రెండు మూడు చోట్ల తవ్వేసిన ఈ కట్టను వెంటనే నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ నాయకులు బాజీ గంగాధర్, రాంబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌పై అవగాహన



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ అలీమ్‌బాషా

మంగళగిరి టౌన్: మంగళగిరి నగర పరిధిలోని 10, 11 సచివాలయాల ప్రజలకు సోమవారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ఎంటీఎంసీ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అలీమ్ బాషా మాట్లాడుతూ సామాన్య ప్రజలు, మధ్యతరగతి, చిరు వ్యాపారులకు జీఎస్టీ తగ్గింపు ద్వారా లభించే ఆర్థిక ప్రయోజనాలను పూర్తిగా చేర్చాలనే లక్ష్యంతో ఈ పథకం రూపొందించినట్లు పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు, షాపుల యజమానులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. షాపు యజమానులు కూడా జీఎస్టీ తగ్గిన మేర కొనుగోలుదారులకు లబ్ధి చేకూరేలా వస్తువులు సరఫరా చేయాలని సూచించారు. నాలుగు వారాల షెడ్యూల్‌ను ప్రజలకు వివరించారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అడిషనల్ కమిషనర్ శకుంతల, జీఎస్టీ అధికారి పద్మనాభం, స్వయం సహాయక సంఘాల, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

ఇచ్చిన మాటను మంత్రి లోకేష్ నెరవేర్చాలి

సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి నేతాజీ



సమావేశంలో మాట్లాడుతున్న నేతాజీ

తాడేపల్లి రూరల్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నారా లోకేష్ నెరవేర్చాలని సీపీఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై. నేతాజీ డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని కుంచనపల్లిలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇప్పటికీ నివాస స్థలాలు ఇవ్వలేదన్నారు. కూటమి అధికారంలోకి రాక ముందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తాడేపల్లి పట్టణ ప్రాంతంలో పర్యటించినపుడు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అర్హులైన పేదలందరికీ ఇంటిస్థలం మంజూరు చేసి, గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్లు నిర్మించాలన్నారు. అక్టోబర్ 3 నుంచి ఇంటిస్థలం, ఇళ్ల పట్టాల మంజూరు కోసం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. మండల నాయకులు నాగపోగు విజయరాజు, తాడేపల్లి మండల కార్యదర్శి పల్లెకృష్ణ, తాడేపల్లి మండల నాయకులు కాజా వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి రంగారావు, నల్లపు కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తజనం.. ఆనంద పరవశం



తాడేపల్లిలో సరస్వతీదేవి పూజలో భక్తులు



విజయకీలాద్రిపై ధైర్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

మంగళగిరిటౌన్: దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తులను ఆనంద పరవశుల్ని చేస్తున్నాయి. మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండల మంతా భక్తులతో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. సోమవారం అమ్మవారు సరస్వతీ అలంకారంలో భక్తులను ఆశీర్వదించారు. మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో సోమవారం అమ్మవారు శ్రీ సరస్వతీదేవి (విద్యాలక్ష్మి) అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ సునీల్ కుమార్ ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- మంగళగిరి గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు శ్రీ సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.
- మంగళగిరి పరిధిలోని గౌతమ బుద్ధ రోడ్డు రాజీవ్ గృహకల్ప రోడ్డు వెంటఉన్న శ్రీ కాళీమాత ఆలయంలో మహిళలు కుంకుమార్చన చేశారు.
- పాత మంగళగిరి దుర్గ నగర్ బైపాస్ వెంట ఉన్న శ్రీ కనకదుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారు శ్రీ సరస్వతీదేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఈఓ దుర్గాప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దుగ్గిరాల: కంఠంరాజుకొండూరులో మహంకాళీ ఆలయంలో అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఫిరంగిపురం: వేమవరం కోటిలింగాల క్షేత్రంలోని మహాకాళేశ్వరి మాతను సోమవారం సరస్వతీమాతగా అలంకరించారు. నిర్వాహకుడు లక్ష్మీనారాయణ పర్యవేక్షించారు.

తాడికొండ: తాడికొండ పడమర వీధి రామాలయం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సాల్లో, స్వరాజ్యనగర్‌తో పాటు పలు ఆలయాలలో అమ్మవారిని సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

జీఆర్ స్కూల్ వద్ద....

మంగళగిరి నగర పరిధిలోని పాత మంగళగిరి జీఆర్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారిని సోమవారం సరస్వతీదేవిగా అలంకరించారు.

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని శ్రీ గంగా బాలత్రిపుర సుందరీదేవి శ్రీ రాజరాజేశ్వరి సమేత త్రిపుర తాండేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఉండవల్లి రెడ్ల రామ మందిరంలో అమ్మవారికి శ్రీ సరస్వతీదేవి అలంకారం చేశారు.

తాడేపల్లి రూరల్: సీతానగరం విజయకీలాద్రిపై సోమవారం ధైర్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. పల్లకీ సేవ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కంఠంరాజుకొండూరులో సరస్వతీదేవిగా



తాడికొండ పడమర వీధి రామలయం వద్ద



చినకాకానిలో ప్రత్యేక అలంకరణలో



కనకదుర్గ ఆలయంలో సరస్వతీదేవిగా



ఉండవల్లిలో సరస్వతీదేవిగా..



తాండేశ్వరస్వామి ఆలయంలో..



కాళీమాత ఆలయంలో సరస్వతీదేవి



తాడేపల్లి జీఆర్ స్కూల్ వద్ద

‘డిజిటల్ బుక్’తో భరోసా

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం
- డిజిటల్ బుక్ స్కానర్ల ఆవిష్కరణలో పార్టీ నేతలు



స్కానర్లను ఆవిష్కరిస్తున్న మంగళగిరి పట్టణ, మండల అధ్యక్షులు రాజేష్, వెంకటకృష్ణ తదితరులు

మంగళగిరి: పార్టీకి ప్రజలు, కార్యకర్తలు రెండు కళ్లు లాంటి వారని, అందరిని కాపాడుకునేందుకు వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిజిటల్ బుక్ స్కానర్లను అందుబాటులోకి తీసుకువచ్చారని ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ తెలిపారు. సోమవారం నగర పరిధిలోని ఆత్మకూరు జాతీయ రహదారి వెంట ఉన్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ పట్టణ, మండల విభాగాల ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ స్కానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ కూటమి నాయకులు, ప్రభుత్వాధికారులు పెడుతున్న అక్రమ కేసులు, ఇబ్బందులనే ప్రతి కార్యకర్తా డిజిటల్ బుక్‌తో అధిష్టానానికి తెలియజేయాలన్నారు. వారు చేస్తున్న అన్యాయానికి న్యాయబద్ధమైన సమాధానం చెప్పేడమే డిజిటల్ బుక్ లక్ష్యమని చెప్పారు. పార్టీలోని కార్యకర్తలు వారికి జరుగుతున్న అన్యాయాన్ని, అక్రమ కేసులను డిజిటల్ బుక్‌లో ఎంటర్ చేస్తే పార్టీ తప్పకుండా న్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడాల్సిన పనిలేదన్నారు. 2029 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయడం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి పని చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సంకె సునీత, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు మాదాల గోపీకృష్ణ, ఎస్సీ విభాగం అధ్యక్షుడు మాతంగి బాబు, జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు కట్టిపోగు భూషణం, ఎస్టీ విభాగం అధ్యక్షుడు దుర్గా దేవి సింగ్ నాయక్, ఎస్సీ విభాగం అధ్యక్షుడు గర్నెపూడి సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు బొట్టు రవి, వల్లంశెట్టి విజయ్, ముత్యాల అప్పా రా వు, బియ్యం శ్రీను, మానం నాగేశ్వరరావు, కొండూ రు లక్ష్మణరావు, శివ, కుక్కమళ్ళ శేషు పాల్గొన్నారు.

తాడికొండలో..

తాడికొండ: టీడీపీ నాయకుల వికృత చర్యలతో ఇబ్బందులకు గురైన కార్యకర్తలకు తగిన న్యాయం చేసేందుకే జగనన్న డిజిటల్ బుక్‌ను ఏర్పాటు చేశారని, జగనన్న 2.0లో హద్దు మీరిన ప్రతి ఒక్కరికీ సరైన సమాధానం ఉంటుందని తాడికొండ మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వంగా పోలారెడ్డి అన్నారు. సోమవారం తాడికొండలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు వారికి జరిగిన అన్యాయాన్ని డిజిటల్ బుక్‌లో పొందుపరచాలన్నారు. చంద్రబాబు, ఆయన తనయుడు రెడ్‌బుక్ పేరుతో రాష్ట్రంలో ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కోర్టులు హెచ్చరిస్తున్నా పోలీసులు వారి తీరు మార్చుకోవడం లేదన్నారు. ప్రజలకు మంచి చేయాల్సిన బాబు, లోకేష ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం సంయుక్త కార్యదర్శి బాకి వెంకటస్వామి, తాడికొండ మండల ఎస్సీ, అనుబంధ విభాగాల అధ్యక్షులు ఎస్సీ, యువజన, బీసీ, మైనార్టీ, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గుంటి రఘువరన్, షేక్ అజీస్, దమ్మాటి మోహనరావు, షేక్ బాబావలి, బొంతా శ్రీకాంత్, గ్రామపార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, షేక్ సలీమ్, షేక్ ఆదిల్, షేక్ ఖలీల్, గోల్డ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు న్యాయం చేయడానికే..

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని అంజిరెడ్డి భవన్‌లో తాడేపల్లి పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్యల ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ యాప్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులు, బాధలు గుర్తించి వారికి న్యాయం చేయడానికి, మనోధైర్యం నింపడానికి డిజిటల్ బుక్ అనే కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారన్నారు. ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా ఎలాంటి అన్యాయం జరిగినా ఈ డిజిటల్ బుక్‌లో ఆ వివరాలను, దానికి సంబంధించిన ఏదైనా ఆధారాలు ఉంటే పొందుపరచాలన్నారు. ఎవరైతే అన్యాయంగా, అక్రమంగా మీ మీద కేసులు పెట్టి ఇబ్బంది పెట్టారో వారిని మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే చట్టం ముందు నిలబెట్టి వారికి శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకుంటామని మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



క్యూఆర్ కోడ్ స్కానర్‌ను ఆవిష్కరిస్తున్న తాడికొండ మండల పార్టీ అధ్యక్షుడు వంగా పోలారెడ్డి



తాడేపల్లిలో డిజిటల్ బుక్ యాప్ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

నేడు డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ

దుగ్గిరాల: దుగ్గిరాల మండల వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం డిజిటల్ బుక్ పోస్టర్ ఆవిష్కరణ ఉంటుందని పార్టీ మండల అధ్యక్షుడు తాడిబోయిన శివగోపయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

అవగాహన ర్యాలీ

దుగ్గిరాల: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కలిగిస్తూ మండల స్థాయి అధికారులు ర్యాలీ చేశారు. సోమవారం దుగ్గిరాల మండల సమావేశ మందిరంలో అవగాహన సదస్సును నిర్వహించారు. అధికారులు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేశారు.

కుక్కలు, పందుల స్వైర విహారం



తాడేపల్లిలో రోడ్లపై కుక్కలు



విచ్చలవిడిగా తిరుగుతున్న పందులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలో వివిధ ప్రాంతాల్లో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. వాటితో ఇబ్బంది పడుతున్నామంటూ స్థానికులు మీడియా ఎదుట వాపోయారు.

నులకపేట, డ్రైవర్స్ కాలనీ, రాయల్ పబ్లిక్ స్కూల్ ప్రాంతాల్లో విచ్చలవిడిగా కుక్కలు, పందులు తిరుగుతున్నాయని తెలిపారు. ఒక పక్క వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులతో ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నామని మరోవైపు శునకాలు, వరాహాలు తిరగడంతో రోగాల బారిన పడతామేమో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మీద తిరగాలంటేనే ఆందోళనగా ఉంటోందని, పిల్లలు బయట ఆడుకోవాలంటే భయపడుతున్నారని, కుక్కలను, పందులను అధికారులు నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

ముంపు బాధితులకు శాశ్వత పరిష్కారం చూపాలి


సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు



తాళ్లాయపాలెం పునరావాస కేంద్రంలో బాబూరావు

తాడికొండ: పునరావాస కేంద్రాలకు తరలించిన వరద ముంపు బాధితులకు భోజనం పెట్టడంతో సరిపెట్టకుండా ముంపు నుంచి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సీహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. సోమవారం వరద ప్రభావిత ప్రాంతాలైన తాళ్లాయపాలెం, ఉద్దండరాయునిపాలెంలో పలువురు నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బాధితుల వద్దకు బాబూరావు వెళ్లి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి అందుతున్న సాయం గురించి అడిగి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృష్ణానదికి వరద నీటి ఉధృతి కారణంగా లంకల్లోని ఇళ్లల్లోకి ఆకస్మికంగా నీళ్లు వచ్చాయని, వరదలొచ్చిన ప్రతిసారి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడం కాకుండా వరద ముప్పు నుంచి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేపట్టాలన్నారు. సింగపూర్ కన్సార్టియం పేరుతో తాళ్లాయపాలెం, ఉద్దండరాచనిపాలెం, లింగాయపాలెం గ్రామాలను తొలగించాలనే యత్నాన్ని పోరాటం ద్వారా నిలువరించామన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం. రవి, నాయకులు షేక్ జానీ, కుంభా ఆంజనేయులు, నండూరి శ్రీ రామ్మూర్తి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాలల అభివృద్ధికి చిల్డ్రన్ పార్లమెంట్



మాట్లాడుతున్న గుడ్ షెపర్డ్ కాన్వెంట్ ప్రతినిధులు

తాడేపల్లి రూరల్: బాలల అభివృద్ధికి చిల్డ్రన్ పార్లమెంట్ ఏర్పాటుచేస్తున్నామని సిస్టర్ విద్య తెలిపారు. గుడ్ షెపర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ పార్లమెంట్ అంశంపై తాడేపల్లి ప్రెస్‌క్లబ్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సిస్టర్ విద్య మాట్లాడుతూ తాడేపల్లి రూరల్ పరిధిలోని 10 గ్రామాల్లో బాలల పార్లమెంట్ ఏర్పాటు చేసి వారికి బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక దాడులు, లింగవివక్ష నుంచి రక్షణ కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలను, ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లపై చైతన్యం కల్పించనున్నామని పేర్కొన్నారు. పి.అనీల్‌కుమార్ మాట్లాడుతూ బాలల సమస్యపై గ్రామస్థాయిలో చర్చించుకునే చక్కటి వేదిక బాలల పార్లమెంట్ అని వివరించారు. నాగమణి మాట్లాడుతూ పోక్సో చట్టం, ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం, లైఫ్ స్కిల్స్, వృత్తి విద్యా కోర్సుల పై అవగాహన కల్పించి, వారిలో మనోధైర్యాన్ని నింపడమే ముఖ్య లక్ష్యమన్నారు. సచివాలయం, ఎంఈవో సిబ్బంది, గుడ్ షెపర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, అత్తోట పోతురాజు. ఇశ్రాయేల్, విజయలక్ష్మి పాల్గొన్నారు.